వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

సుభాష్‌నగర్, మార్చి 7 : జిల్లాకేంద్రంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న సుమారు 7,500 మంది ఉద్యోగులకు వెల్‌నెస్ సెంటర్ అనుకూలంగా ఉంటుందని ఆకాశవాణి ఎఫ్ఎం కేంద్రం ఉద్యోగులు జ్యోతిరాజ్, మోహన్‌దాసులు వివరించారు.

ఆదర్శ పాఠశాలలో సైన్స్‌ఫేర్

జక్రాన్‌పల్లి, మార్చి 7: మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో సైన్స్‌ఫేర్‌ను గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఈవో శ్రీనివాస్, విశిష్టఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లింగన్న హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించారు. టీయూ ప్రొఫెసర్ మహేందర్.. సైన్స్ పరిశోధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాజేశ్‌రెడ్డి, డిచ్‌పల్లి పాఠశాల ప్రిన్సిపాల్ గణేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

ఇందల్వాయి, మార్చి 7 : ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో మండలకేంద్రంలో ఉండే మేస్త్రీ దేవేంద్ల శ్రీను (43) రైలు కింద పడి గురువారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా, రాయవరంలోని మర్కాపురానికి చెందిన శ్రీను.. నెల రోజుల క్రితం మేస్త్రీ పనిచేస్తూ భవనం పై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. అనారోగ్యంతో ఉన్న శ్రీను జీవితంపై విరక్తి చెంది గురువారం రైల్వేగేట్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వద్ద ఉన్న ఆధారాలతో అతడి కుమారుడికి సమాచారం అందజేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బేటీ బచావో - బేటీ పడావోపై అవగాహన

మోస్రా (చందూర్), మార్చి 7 : మోస్రాలోని రైతువేదికలో బోధన్ సీడీపీవో జానకి ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంపై గురువారం అవగాహన కల్పించారు. ఆడపిల్లలను మగవారితో సమానంగా చదివించాలని అన్నారు. చిల్డ్రన్ హోమ్స్, స్వచ్ఛంద సంస్థలపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్ వైజర్ మమతను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ పిట్ల ఉమాశ్రీరాములు, తహసీల్దార్ మారుతి, ఎంపీడీవో ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

ముస్తాబైన శివాలయాలు

సారంగాపూర్/ సిరికొండ, మార్చి 7 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. రూరల్ మండలంలోని మల్లారం శివారులో ఉన్న లింగేశ్వర గుట్ట ఆశ్రమం ముస్తాబైంది. ఉదయం నుంచి రాత్రి వరకు ఆశ్రమపీఠాధిపతి పిట్ల కృష్ణ మహరాజ్ ఆధ్వర్యంలో పూజలు కొనసాగనున్నాయి. జిల్లా నలుమూలాల నుంచి సుమారు 10 వేల మంది హాజరు కానున్నారని, ఏర్పాట్లు పూర్తిచేశామని నిర్వాహకులు తెలిపారు.

సిరికొండలోని అటవీ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న లొంక రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని, ఆలయంలో భక్తుల కోసం మౌలిక సదుపాయాలు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా అమలుచేయాలి

కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి

వినతిపత్రాన్ని చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కంఠేశ్వర్, మార్చి 7 : ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలుచేయాలని కోరుతూ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు బీఆర్ఎస్ నాయకులు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ ఆదేశాల మేరకు వినతిపత్రాన్ని అందజేశామని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలుచేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్‌లో భాగంగా దరఖాస్తులు చేసుకున్న 25 లక్షల మందిని దృష్టిలో పెట్టుకుని, వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించే నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు ఫోన్ చేయడం, ఫీజులు కట్టాలని ప్రభుత్వ అధికారులు ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలుచేయాలని, పంటలకు సాగునీరు అందేలా చూడాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, సత్యప్రకాశ్, సంతోష్, సదానంద్, చింతకాయల రాజు, కరిపె రాజు, అగ్గు సంతోష్, మెతుకు శివకుమార్, తెలంగాణ శంకర్, మధు, నరేశ్, అబ్దుల్ బారీ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ ఆయకట్టుకు నీటి విడుదల

నిజాంసాగర్, మార్చి 7: నిజాంసాగర్ ఆయకట్టు కింద సాగవుతున్న యాసంగి పంటల కోసం గురువారం ఆరో విడుత నీటిని విడుదల చేసినట్లు ఏఈ శివప్రసాద్ తెలిపారు. సాగర్ ప్రధాన కాలువ ద్వారా రెండు వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశామని చెప్పారు. ఇప్పటివరకు ఐదు విడుతల్లో 7.60 టీఎంసీల నీటిని పంటల కోసం అందించామని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 10వ తేదీన ఆరో విడుత నీటిని విడుదల చేయాల్సి ఉండగా.. ఆయకట్టు పంటలకు నీరు అవసరం ఉండడంతో ముందుగానే విడుదల చేశామని చెప్పారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద మొత్తం లక్షా 25 వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయని తెలిపారు.

వివిధ పండుగలను పురస్కరించుకొని ఆర్టీసీ ఆధ్వర్యంలో 15.10.2023 నుంచి 22.01.2024 వరకు 'గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్'ను నిర్వహించగా నిజామాబాద్ రీజియన్ మూడో స్థానంలో నిలిచింది. సకాలంలో బస్సులు నడిపి ప్రతిభ కనబర్చిన మూడు రీజియన్లకు హైదరాబాద్ ఆర్టీసీ కళాభవన్‌లో ఎండీ సజ్జనార్ గురువారం సిబ్బందిని సన్మానించి, అభినందించారు.

– ఖిలీల్‌వాడి, మార్చి 7

ఘనంగా మహిళా దినోత్సవం

జీజీహెచ్‌లో వేడుకల్లో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

ఖిలీల్‌వాడి/సారంగపూర్/ ఖిలీల్‌వాడి, మార్చి 7 : జిల్లాలోని పలు ప్రాంతాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని నిశిత కళాశాలలో మెడికవర్ దవాఖాన గైనకాలజిస్ట్ సుష్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు గర్భాశయ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భాశయ వ్యాధి నివారణకు హెచ్ఐవీ వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉంటుందని, ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందజేసేందుకు పార్లమెంట్‌లో ఇటీవల బిల్లు పాస్ చేసినట్లు తెలిపారు. నగరంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో మహిళల కోసం వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించామని సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాక్సినేషన్‌పై వివరించారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శులు సుధాకర్, మంద స్వరూపారాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. రూరల్ మండలంలోని గుండారం జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ంఎ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులు అహల్య, నవీనాకుమారి, బాల జయంతి, పుష్పలతను సన్మానించారు.

ధర్పల్లిలోని పాత గురడిరెడ్డి సంఘంలో ధర్పల్లి, ఇందల్వాయి, సిరికొండ మూడు మండలాలకు చెందిన 308 లబ్ధిదారులకు, నగరంలోని క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్, మోపాల్, డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి మండలాలకు చెందిన 115 మంది లబ్ధిదారులకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలుచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

– ధర్పల్లి/ సారంగపూర్, మార్చి 7

నగరంలోని ఎస్ఎస్ఆర్ కళాశాల 30వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. పూర్వవిద్యార్థులు, కామారెడ్డి మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి, టీయూ ప్రొఫెసర్ ఆంజనేయులు, జైపాల్‌రెడ్డి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. బాగా చదువుకోవాలని ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ మారయ్యగౌడ్, హరితాగౌడ్ సూచించారు. విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

–ఖిలీల్‌వాడి, మార్చి 7

ధర్మాన్ని రక్షించాలి : ఎమ్మెల్యే పోచారం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

కోటగిరి, మార్చి 7 : ధర్మం ఉన్న చోటనే భగవంతుడు ఉంటాడని, ప్రతిఒక్కరూ ధర్మాన్ని రక్షించాలని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. పోతంగల్ మండలం కారేగాం గ్రామశివారులో ఉన్న మహదేవ్ గుట్టపై కొనసాగుతున్న అఖండ శివనామసప్తాహం కార్యక్రమంలో గురువారం పాల్గొని పూజ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేశామని, కారేగాం మహదేవ్ గుట్ట అభివృద్ధికి మొత్తం రూ.95 లక్షలు మంజూరు చేశామని గుర్తు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోచారాన్ని గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ శివరాజ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సిరాజ్, విండో చైర్మన్ శాంతేశ్వర్‌పటేల్, ఎంపీటీసీ ఉమారాంబాబు, నీరడి గంగాధర్, లక్ష్మణ్‌పటేల్, రాంపటేల్, విఠల్ పటేల్, హరిపటేల్, షాజీ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

వినాయక్‌నగర్, మార్చి 7 : మహారాష్ట్ర నుంచి నిజామాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి అదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ టీమ్ గురువారం పట్టుకున్నది. నిర్మల్ జిల్లా బాసర నుంచి నవీపేట్ వైపు వస్తున్న కారును నాగేపూర్ వద్ద సీఐ విలాస్ సిబ్బందితో కలిసి గురువారం తనిఖీ చేశారు. అక్రమంగా తరలిస్తున్న 3.5 లీటర్ల వివిధ రకాల మద్యాన్ని స్వాధీనం చేసుకొని, కమ్మర్‌పల్లి మండం నాగాపూర్ గ్రామానికి చెందిన బసకొండ మనోజ్, గడ్డం పవన్‌ను అరెస్టు చేశారు. నిందితులతోపాటు కారును నిజామాబాద్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు. దాడిలో సిబ్బంది సాగర్‌రావు, సలీం, గోపి, కార్తీక్, కిరణ్ కుమార్, నర్సయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన

వినాయక్‌నగర్, మార్చి 7 : నగరంలోని రైల్వేస్టేషన్‌లో సైబర్ మోసాలపై నిజామాబాద్ రైల్వే ఎస్సై సాయిరెడ్డి.. సిబ్బందితో కలిసి ప్రయాణికులకు గురువారం అవగాహన కల్పించారు. ఫేక్ కాల్స్‌ను నమ్మి మోసపోవద్దన్నారు. సైబర్ మోసాలబారిన పడితే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైల్వే పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలుశిక్ష

వినాయక్‌నగర్, మార్చి 7 : నగర ట్రాఫిక్ పోలీసులు ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. వారిని కోర్టులో గురువారం హాజరుపర్చినట్లు ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ తెలిపారు. ఐదుగురు వాహనదారులకు రూ.6,100 జరిమానాతోపాటు కొల్లాపూర్ గ్రామానికి చెందిన వెంకటరమణకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ తీర్పుచెప్పారని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ వెల్లడించారు.

బడాపహాడ్‌ను దర్శించుకున్న సునీతా లక్ష్మారెడ్డి

ప్రసాదం సిద్ధం చేస్తున్న సునీతా లక్ష్మారెడ్డి

వర్ని, మార్చి 7 : మండలంలోని బడాపహాడ్‌ను మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఆమెకు బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. బడాపహాడ్ దర్గాపై ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆమె వెంట వర్ని జడ్పీటీసీ సభ్యుడు బర్దావల్ హరిదాస్, మండల కో–ఆప్షన్ సభ్యుడు కరీం, రైతు బంధు సమితి మండల కన్వీనర్ సింగంపల్లి గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లాలి గిరి, నాయకులు రాజు, కృష్ణారెడ్డి ఉన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌కు జరిమానా

వర్ని, మార్చి 7 : మండలంలోని పాత వర్ని గ్రామశివారు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌కు గురువారం రూ. 2వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ మోతీసింగ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు రాత్రి వేళ్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం రాత్రి ట్రాక్టర్‌ను వర్ని పోలీసులు స్వాధీనం చేసుకొని, తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దార్‌కు అప్పగించారు.

సంక్షిప్తంగా..

- **ధ్వజ స్తంభం ఏర్పాటు** - రుద్రూర్, మార్చి 7 : మండలంలోని చిక్కడ్‌పల్లిలో ఇటీవల నిర్మించిన హనుమాన్ ఆలయం ఎదుట గ్రామపెద్దల సమక్షంలో ధ్వజ స్తంభాన్ని గురువారం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు.
- **హైమాస్ట్ లైటింగ్ ప్రారంభం** – కోటగిరి, మార్చి 7 : మండలకేంద్రంలోని మిర్జాపూర్‌క్యాంప్‌లో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద హైమాస్ట్ లైట్‌ను ఎన్టీఆర్ అభిమానులు శ్రీధర్, రమేశ్‌బాబు గురువారం ప్రారంభించారు. జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ లైటింగ్ ఏర్పాటుకు రూ.1.50 లక్షలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు.
- **సాంఘిక సంక్షేమ పాఠశాల తనిఖీ** - డిచ్‌పల్లి, మార్చి 7 : మండలంలోని సుద్దపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలను ఆరోగ్య విస్తీర్ణాధికారి శంకర్ గురువారం తనిఖీ చేశారు. వంట సరుకులను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు.
- **పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్** - డిచ్‌పల్లి, మార్చి 6 : మండలంలోని బీబీపూర్ తండాలో ఇంటి పన్ను వసూళ్ల కోసం గురువారం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శుల టీం లీడర్ కిషన్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి పన్ను వసూలు చేశారు.
- **పీడీఎస్ బియ్యం పట్టివేత** - వర్ని, మార్చి 7 : హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని వర్ని వద్ద సివిల్ సప్లయిస్ అధికారులు గురువారం పట్టుకున్నారు. లారీలో తరలిస్తుండగా 24.7 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు సివిల్ సప్లయిస్ డీటీ నిఖిల్‌రాజ్, సివిల్ ఓఎస్‌డీ టాస్క్‌ఫోర్స్ అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. లారీని పోలీసులకు అప్పగించగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.
- **11న నడ్పల్లి తైబజార్ వేలం** - డిచ్‌పల్లి, మార్చి 7 : మండలంలోని నడ్పల్లి జీపీ కార్యాలయంలో ఈనెల 11న ఉదయం 11.30 గంటలకు తైబజార్‌కు వేలం నిర్వహించనున్నట్లు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి కిషన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.50వేల డిపాజిట్‌ను జీపీలో చెల్లించాలని పేర్కొన్నారు.
- **నర్సరీ పరిశీలన** – భీమ్‌గల్, మార్చి 7: కుప్కల్‌లోని నర్సరీని ఎంపీడీవో సంతోష్‌కుమార్ గురువారం సందర్శించారు. నర్సరీ పెంపకంపై ఉపాధిహామీ సిబ్బందికి సూచనలు చేశారు. జీపీ కార్యాలయంలో నీటి సమస్య, పారిశుధ్య సమస్యలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు.
- **విద్యార్థులకు రక్తదాన శిబిరం** - మాక్లూర్, మార్చి 7: దాస్‌నగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, ప్రభుత్వ హాస్పిటల్ నిజామాబాద్ సహకారంతో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.సరిత తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.రవీందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లావణ్య దుర్గానగర్, కింది తండా, సింగంపల్లి, ఇలియానాయక్ తండా, మాక్లూర్ గ్రామాల రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.
- **పరీక్ష అట్టల పంపిణీ**- మోర్తాడ్, మార్చి7: పాలెం ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో, మోర్తాడ్ ఉర్దూ మీడియం పాఠశాలలో ముస్లిం పెద్దలు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను గురువారం పంపిణీ చేశారు.
- **కార్యవర్గం ఎన్నిక**- మోర్తాడ్, మార్చి7: మోర్తాడ్‌లోని పెనుయేల్ చర్చిలో గురువారం బాల్కొండ నియోజకవర్గ నూతన పాస్టర్స్ అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రభాకర్, కార్యదర్శిగా సొలొమాన్ రాజ్, కోశాధికారిగా అనంతరావు, ఉపాధ్యక్షుడిగా ఇమ్మానుయేల్, కో–కార్యదర్శిగా సీయోను ఎన్నికయ్యారు.
- **గాండ్లపేట్‌లో వందశాతం పన్నుల వసూలు** –మోర్తాడ్, మార్చి7: మండలంలో 75 శాతం పన్నుల వసూళ్లు పూర్తయ్యాయి. గురువారం నాటికి గాండ్లపేట్‌లో వందశాతం పన్నులు వసూలైనట్లు ఎంపీవో శ్రీధర్ తెలిపారు. గురువారం దోన్‌పాల్‌లో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి రూ.36వేలు వసూలు చేసినట్లు తెలిపారు. మండలంలో మొత్తం రూ.లక్షా 56వేలు వసూలు చేసినట్లు చెప్పారుచెప్పారు.
- **నిత్యావసర వస్తువుల పంపిణీ**- భీమ్‌గల్, మార్చి 7: మండలంలోని మెండోరాకు చెందిన శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు 'నా కలం అక్షరసత్యం' ఫేస్‌బుక్ సోషల్ మీడియా నిత్యావసర సరుకులు, బియ్యం అందించింది. వాటిని ఎంపీటీసీ రవీందర్ చేతుల మీదుగా అందజేశారు.
- **పీడీఎస్ బియ్యం పట్టివేత**- నవీపేట,మార్చి7: మండల కేంద్రం సుభాష్‌నగర్ నుంచి మహారాష్ట్రకు బొలేరో వాహనంలో తరలిస్తున్న ఎనిమిది క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై యాదగిరిగౌడ్ గురువారం తెలిపారు. బోర్గం గ్రామానికి చెందిన సయ్యద్ సాబేద్, నవీపేటకు చెందిన షేక్ ఫెరోజ్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశామని పేర్కొన్నారు.

మహిళకు ఘన సన్మానం

బోధన్ న్యాయస్థానంలో సన్మానం పొందిన న్యాయవాదులు, సిబ్బంది

శక్కర్‌నగర్/నందిపేట్/రెంజల్, మార్చి 7: బోధన్ న్యాయస్థానంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళా న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి రవికుమార్, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ జూనియర్ పూజిత, అదనపు జూనియర్స్ శివసాయి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నందకుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ జి.శ్యాంరావు, డాక్టర్ పల్నాటి సమ్మయ్య, సంయుక్త కార్యదర్శి వాజీద్ హుస్సేన్, న్యాయవాదులు సీహెచ్‌వీ హన్మంత్‌రావు, కోటేశ్వర్ రాజు, పటేల్ రాఘవేంధర్, న్యాయశాఖ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని భాగంగా ఎంపీపీ వాకిడి సంతోష్‌కుమార్‌రెడ్డి, ఆర్ఆర్ ఫౌండేషన్ ఇన్‌చార్జి లింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు మండలాల పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులను, సభ్యులు సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని మాత శిశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మహిళ సాధికారిత దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రంగోళీ, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి జడ్పీటీసీ మేక విజయా సంతోష్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S. Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Chaganti Alias Cheganti Naresh** S/o. Chaganti Alias Cheganti Poshanna, Aged 37 Yrs, Occ:Business, R/o. H.No.4-64, Yanampally (V) Dichpally (M), Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client Company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Existing RCC Roofed house with Open Place bearing GP No.4-64 admeasuring **total area 164.69 Sq.Yds or 137.69 Sq.Mtrs out of which RCC Roofed Plinth area 578.97 Sq.fts** situated at Yanampally Village of Dichpaly Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Yanampally, under the Jurisdiction of Regn. Sub Dist Nizamabad Rural and Regn. Dist Nizamabad (Subject matter of the Regd. Gift Settlement Deed Document No. 7728/2023. Dt. 30.08.2023 SRO Nizamabad Rural)

As bounded by: North: House of T.Bhoomaiah, **South:** House of Satla Sailu, **East:** G.P.Road, **West:** G.P.Road.

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad,Cell:9848094409

హాసాకొత్తూర్‌లో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

హైమాస్ట్ లైట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కమ్మర్‌పల్లి, మార్చి7: మండలంలోని హాసాకొత్తూర్‌లో కుమ్రంభీమ్, స్వామి వివేకానంద విగ్రహాల వద్ద హైమాస్ట్ లైట్లను గురువారం జీపీ కార్యదర్శి నర్సయ్య, వీడీసీ అధ్యక్షుడు కొమ్ముల రజనీకాంత్ ప్రారంభించారు. గ్రామంలో నాలుగు ప్రధాన కూడళ్ల వద్ద చీకటిగా ఉందని మాజీ సర్పంచ్ ఏనుగు పద్మా రాజేశ్వర్, ఎంపీటీసీ నోముల రజితా నరేందర్ వినతి మేరకు జడ్పీటీసీ రాధ తన నిధుల నుంచి ప్రస్తుతం రెండు చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. మాజీ ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, వీడీసీ కార్యదర్శి శ్రావణ్, తెడ్డు కిరీటి, శ్రీనివాస్, మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

మోర్తాడ్‌లో ముగ్గులు వేస్తున్న మహిళాసంఘాల సభ్యులు

బోధన్/మోర్తాడ్/మాక్లూర్/బాల్కొండ, మార్చి 7: ఓటర్ల చైతన్యం కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో గురువారం ముగ్గులు, మెహెందీ పోటీలను నిర్వహించారు. బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళలు ఓటు, ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు, తదితర అంశాలపై ముగ్గులు వేశారు. పలువురు మహిళలకు తమతమ చేతులపై ఓటర్లను చైతన్యం కలిగించే విధంగా మెహెందీతో రాతలను రాశారు. మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. మోర్తాడ్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళాసంఘాల సభ్యులకు రంగోళీ, మెహెందీ పోటీలు నిర్వహించారు. మాక్లూర్ ఐకేపీ కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సువర్ణ అధ్యక్షతన ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. ఓటరు నమోదుపై బాల్కొండలో మహిళా సంఘాలకు ఎంప